క్లుప్తంగా

మృతుల పేర్లు తొలగించాలి



గూడూరు: మండలంలోని ప్రతీ పోలింగ్ బూత్‌ల్లో మౌలిక వసతులు ముందస్తుగా ఏర్పాటు చేయాలని ఆర్డీఓ కొమురయ్య అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లతో ఓటరు నమోదు ప్రక్రియ, పోలింగ్ బూత్‌ల ఏర్పాటు, వసతులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు కార్యక్రమంలో గ్రామంలో అర్హులైన ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని, మృతుల పేర్లు తొలగించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్‌కుమార్, ఎమ్మార్వై మల్లయ్య పాల్గొన్నారు.

డాక్టరేట్ ప్రదానం



కొత్తగూడ: కొత్తగూడ మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన గట్టి మమత జంతుశాస్త్రంలో పీహెచ్‌డీ పూర్తి చేసి డాక్టరేట్ అందుకున్నారు. కాకతీయ యూనివర్సిటీ గుర్తించి డాక్టరేట్ అందించినట్లు ఆమె తెలిపారు.

వస్త్ర పరిశ్రమ నెలకొల్పాలి

చిన్నగూడూరు: జిల్లా కేంద్రంలో వస్త్ర పరిశ్రమ నెలకొల్పి, నేత కార్మికుల బాధలను తీర్చాలని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను జిల్లా పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆయన స్వగృహంలో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వేముల వెంకన్న, ప్రధాన కార్యదర్శి అలవాల రామకృష్ణ, చిన్నగూడూరు మండల అధ్యక్షుడు దాసరి నరేందర్, పలు మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టు



కేసముద్రం: ప్రగతిభవన్ ముట్టడికి వెళ్తున్న నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టయిన అల్లంగణేష్, ముజీబ్ అక్తర్‌తోపాటు పలువురు నాయకులకు మండల అధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, ధన్నసరి సొసైటీ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్‌రావు, ఉప సర్పంచ్ బానోతు వెంకన్న, సుధాకర్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి మద్దతు తెలిపారు.

మరిపెడ: ప్రగతి భవన్ ముట్టడికి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులను శనివారం ముందస్తుగా మరిపెడ పోలీసులు అరెస్ట్ చేశారు.

కుంభమేళాను విజయవంతం చేయాలి

కొత్తగూడ: బంజార కుంభమేళాను విజయవంతం చేయాలని మహబూబాబాద్ మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ రవీందర్ నాయక్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఆశ్రమ పాఠశాలలో కుంభమేళ కరపత్రాలను ఆవిష్కరించారు. మహారాష్ట్రంలోని జలగావ్ జిల్లా గోద్రిలో జనవరి 25నుంచి 30వ తేదీ వరకు బంజార కుంభమేళ జరుగుతుందన్నారు. సర్పంచ్ మల్లెల రణధీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హైబ్రిడ్ వంగడాలతో అధిక దిగుబడులు

గార్ల: హైబ్రిడ్ మిరప వంగడాలతో పంటలో అధిక దిగుబడులు సాధించవచ్చని యూనిసెఫ్ అగ్రిటెక్ కంపెనీ మేనేజర్ రాంబాబు రైతులకు సూచించారు. శనివారం గార్ల మండలం సరిహద్దుతండాలో మల్లిక మిరప వంగడం సాగు చేసిన రైతు మిరపతోటలో ఆయన క్షేత్ర ప్రదర్శన చేసి రైతులకు అవగాహన కల్పించారు. హరినాయక్, సునీల్, అశోక్, అనీల్, రవి, కిరణ్, రైతులు పాల్గొన్నారు.

బీసీల అంశం చేర్చాలి

కేసముద్రం: జనాభా గణనలో బీసీల అంశాన్ని చేర్చాలని సామాజిక వేత్త పరికిపండ్ల అశోక్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో బీసీ కుల గణన కోసం చేపట్టిన కోటి ఉత్తరాల కార్యక్రమంలో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు నర్సయ్య, కిషన్, వెంకన్న, కొమురయ్య, మల్లేష్, అలీ పాల్గొన్నారు.

పీడీ యాక్ట్ నమోదు చేయాలి



గూడూరు: నిరసన తెలుపుతున్న మాలధారులు



మహబూబాబాద్ రూరల్: సీఐ సతీష్‌కు ఫిర్యాదు చేస్తున్న నాయకులు



మరిపెడలో..

గూడూరు: అయ్యప్పస్వామి చరిత్రపై, హిందూ సంప్రదాయంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నాస్తికుడైన బైరి నరేష్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ.. మండల కేంద్రంలో శనివారం అయ్యప్ప స్వామి మాలధారులు ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వామి దీక్షాపరులు హెచ్.శ్రీనివాస్, సురేందర్, స్వామి, బాలూనాయక్, బిచ్చానాయక్, వీరమల్లు, నరేష్‌రెడ్డి, కిషన్ పాల్గొన్నారు.

డోర్నకల్: స్థానిక గాంధీ సెంటర్‌లో అయ్యప్పమాల ధరించిన భక్తులతోపాటు స్థానికులు ధర్నా నిర్వహించారు. నరేష్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు.

మరిపెడ: అయ్యప్పస్వామిని దూషించాడని నిరసిస్తూ మరిపెడలో అయ్యప్ప, శివస్వాములు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.

కేసముద్రం: మండల కేంద్రంలో అయ్యప్ప స్వాములు, భక్తులు రాస్తారోకో నిర్వహించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి, అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలంటూ ఎస్సై రమేష్‌బాబుకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో యాకుబ్‌రెడ్డి, సంపత్, నర్సింహారెడ్డి, నాగేశ్వరాచారి, వెంకట్‌రెడ్డి, నాగేశ్వరాచారి పాల్గొన్నారు.

బయ్యారం: నరేష్‌పై ప్రభుత్వం కఠిన చర్య తీసుకోవాలని ఆంజనేయస్వామి మాలధారులు కోరారు. కార్యక్రమంలో భూక్య రవినాయక్, నరేష్, మంగీలాల్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

కురవి: మండలంలోని మోద్గులగూడెం గ్రామంలో అయ్యప్ప మాలధారులు రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో దేవేందర్‌రెడ్డి, ఐలి నరహరి తదితర స్వాములు పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: అయ్యప్పస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌పై పీడీయాక్టు నమోదు చేయాలని కోరుతూ విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ టౌన్ సీఐ వై.సతీష్‌కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ వెంకటేశ్వర్లు, భజరంగ్‌దళ్ జిల్లా సంయోజక్ కొత్త రాము, కార్యకర్తలు పాల్గొన్నారు.

దంతాలపల్లి: హిందు దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నరేష్‌పై పీడీ యాక్ట్ కేసు నమోదు చేయాలని దంతాలపల్లి పోలీస్‌స్టేషన్‌లో అయ్యప్ప మాలధారులు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, శ్రీను, అర్జున్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదానం



సర్టిఫికెట్ అందిస్తున్న ఆర్డీఓ రమేష్

తొర్రూరు: రక్తదానం మహాదానమని ఆర్డీఓ ఎల్.రమేష్ అన్నారు. లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ కుందూరు రాజేందర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. హెల్త్‌క్యాంపుతో పాటు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. సేవా తరుణి ఆధ్వర్యంలో అంబేడ్కర్ నగర్ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పెయింటింగ్ ఆర్ట్ పుస్తకాలు, కలర్ స్కెచ్, పలకలు పంపిణీ చేశారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ టీచర్స్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు చీరలు అందజేశారు. వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు నిత్యావసరాల నిమిత్తం డాక్టర్ రాజేందర్‌రెడ్డి రూ.30 వేలు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ మాజీ గవర్నర్ తమ్మెర లక్ష్మీనరసింహారావు, ప్రతినిధులు మాదారపు వేణుగోపాల్, నాళ్ల కృష్ణమూర్తి, వజినెపల్లి దీప, శైలజ, వెంకటేశ్వరరావు, రేగూరి వెంకన్న, వెంకటేశ్వర్లు, వరప్రసాద్, విశ్వేశ్వరరావు, రాయిపల్లి యాకయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు శ్రద్ధతో చదవాలి



మాట్లాడుతున్న ఎన్‌ఆర్‌ఐ జితేందర్‌రెడ్డి

కేసముద్రం: విద్యార్థులు శ్రద్ధ వహించి చదవాలని, అప్పుడే మంచి భవిష్యత్ ఉంటుందని ఎన్‌ఆర్‌ఐ దంపతులు గంజి జితేందర్‌రెడ్డి, ప్రియ అన్నారు. శనివారం ఇనుగుర్తి మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలను వారు సందర్శించి, విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, స్పోకెన్ ఇంగ్లిష్‌పై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.. పాఠశాలలో లైబ్రరీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఇంగ్లిష్‌లో ఉపన్యాసం ఇచ్చిన 30మంది విద్యార్థులకు రూ.3వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రాజేందర్, సంధ్యారాణి, గోపి, యాకయ్య, ఆజాద్‌చంద్రశేఖర్, శ్రీనివాసరావు, కుమారస్వామి, లక్ష్మీ, నర్సమ్మ పాల్గొన్నారు.

ముగిసిన లక్ష్మణ్ నిరంతర విద్యాబోధన



మాట్లాడుతున్న లక్ష్మణ్ పమార్

మహబూబాబాద్: 70గంటలు ఆపైన గిన్నిస్ వరల్డ్ రికార్డు మార్తన్ మ్యాథమెటిక్స్ లెకర్చర్ కోసం డిసెంబర్ 27 మధ్యాహ్నం 12గంటల నుంచి 31 తెల్లవారుజాము నాలుగు గంటలపాటు విద్యాబోధన చేసి 88 గంటలు పూర్తి చేయడం జరిగిందని మ్యాథ్స్ ఎక్స్‌ఫర్ట్, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు హోల్డర్ లక్ష్మణ్ పమార్ పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. కార్యక్రమం వెరిఫికేషన్ కోసం బ్రిటిష్ కోర్టుకు పంపిస్తే జడ్జిమెంట్ రావడానికి 45నుంచి 90రోజులు పడుతుందన్నారు. వారు పరిశీలించిన గిన్నిస్ వరల్డ్ రికార్డు సర్టిఫికెట్‌ను ప్రదానం చేస్తారన్నారు. కార్యక్రమంలో జనార్దన్, నరేందర్, ప్రశాంత్, అమర్‌జీత్ సింగ్, శ్రీపాల్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణ్ పామర్‌కు సన్మానం

మహబూబాబాద్ అర్బన్: లక్ష్మణ్ పామర్‌ను వికాస్ కళాశాల కరస్పాండెంట్ బిక్కి వెంకటేశ్వర్లు శనివారం ఘనంగా సన్మానించి సత్కరించారు.

ఫొటోగ్రఫీ పోటీల్లో ద్వితీయ బహుమతి



బయ్యారం: బహుమతి అందుకుంటున్న సందీప్



కేసముద్రం: బహుమతి అందుకుంటున్న రవి

బయ్యారం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అరకులో డిసెంబర్ 27నుంచి 30వరకు నిర్వహించిన జాతీయస్థాయి ఫొటోగ్రఫీ పోటీల్లో బయ్యారానికి చెందిన ఫొటోగ్రాఫర్ సందీప్‌యాదవ్‌కు ద్వితీయ స్థానం వచ్చింది. జాతీయస్థాయిలో ఖమ్మం ఫొటో ఆర్ట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఐదు విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో ఆర్టిస్టిక్ పోట్రైచర్ విభాగంలో సందీప్ తీసిన ఫొటో రెండో స్థానానికి ఎంపికైంది. దీంతో తెలంగాణ ఫొటోగ్రఫీ అకాడమీ సెక్రటరీ విశ్వేధర్‌రెడ్డి, ఏపీ ఫొటోగ్రఫీ అకాడమీ సెక్రెటరీ సుధాకర్ తదితరులు బహుమతిని అందజేశారు.

కేసముద్రం: మండల కేంద్రానికి చెందిన అనుమాస రవికి అనే ఫొటోగ్రాఫర్ జాతీయస్థాయి మెరిట్ ద్వితీయ బహుమతిని అందుకున్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రవిని, పలువురు అభినందించారు.

మండల అధ్యక్షుడిగా ఉమేష్

గూడూరు: తెలంగాణ గూడూరు మండల వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడిగా శీలం ఉమేష్, వైస్ ప్రెసిడెంట్‌గా సుధాకర్‌ను నియమిస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుతారి రమేష్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

బీజేపీ విస్తారక్‌గా శ్రీనివాసచారి

మహబూబాబాద్ రూరల్: బీజేపీ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ విస్తారక్‌గా శ్రీనివాసచారిని పార్టీ అధిష్టానం నియమించిందని జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రామచందర్‌రావు శనివారం తెలిపారు. అదే విధంగా మహబూబాబాద్ నియోజకవర్గ పాలక్‌గా అమర్‌సింగ్ లీలావత్, డోర్నకల్ నియోజకవర్గ పాలక్‌గా రమేష్ రాథోడ్ నియామకం అయ్యారన్నారు. డోర్నకల్ నియోజకవర్గ ప్రభారీగా ఈవీ రమేష్‌ను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

మహబూబాబాద్: విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు ఆకాంక్షించారు. స్థానిక మార్గదర్శి ఐటీఐ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రవీందర్‌రావు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు అన్నిరంగాల్లో రాణించాలన్నారు. కష్టపడి చదివినప్పుడే భవిష్యత్‌లో ఉన్నత స్థానంలో ఉంటారన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సంధ్యారాణి, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ ఉమ్మగాని అరుణ్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరామ్, బాలాజీ , చంద్రశేఖర్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

న్యూ ఇయర్ వేడుకలు



మహబూబాబాద్ రూరల్: వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



నెల్లికుదురు: కేక్‌కట్ చేస్తున్న ఉపాధ్యాయులు



గార్ల: జిల్లా పరిషత్ హైస్కూల్లో..

నూతన సంవత్సర వేడుకలు పలు ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించుకున్నారు. కేక్‌లు కట్ చేసి 2022కు వీడ్కోలు పలికి 2023 సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ వేడుకలు జరిపారు. - సాక్షి నెట్‌వర్క్

ముమ్మరంగా బీటీ రోడ్డు పనులు

గార్ల: పట్టణంలో రూ.40లక్షల డీఎంఎఫ్‌టీ నిధులతో చేపట్టిన కిలోమీటర్ బీటీ రోడ్డు రెన్యూవల్ నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఆర్‌అండ్‌బీ ఏఈ అనిల్ పర్యవేక్షణలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ కాంట్రాక్టర్ బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్నారు. ఇంతకాలం గార్ల పట్టణంలో గుంతలమయంగా ఉన్న రోడ్డుకు గతంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గుంతల్లో సన్న కంకర చిప్స్ పోసినా కొంతకాలం తర్వాత మళ్లీ రహదారి గుంతలమయం అయ్యింది. పలుమార్లు సాక్షిలో గుంతలమయంగా తయారైన బీటీ రహదారికి మరమ్మతులు చేపట్టాలని వరుస కథనాలు వచ్చాయి. ఎట్టకేలకు ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి బీటీ రోడ్డుకు రెన్యువల్ నిర్మాణ పనులు చేపడుతున్నారు.

సంక్షిప్త సమాచారం

ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి

బయ్యారం: ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ప్రత్యేక హక్కుల సాధనకు ఆదివాసీలు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి కోరం శేషయ్య పిలుపునిచ్చారు. మండలంలో శనివారం ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులు హక్కులు కోరడం సరైంది కాదన్నారు. ఈ సమావేశంలో నాయకులు రవి, రాజేష్, శ్రీరాములు, గోపాల్, క్రిష్ణ, నగేష్, వెంకటేశ్వర్లు, శివకుమార్, రామస్వామి పాల్గొన్నారు.

రెండో విడత గొర్రెలను పంపిణీ చేయాలి

కేసముద్రం: రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత గొర్రెలను వెంటనే పంపిణీ చేయాలని గొల్ల కురుమల ఐక్య పోరాట కమిటీ సంఘం మండల అధ్యక్షుడు ముదిగిరి కుమారస్వామి డిమాండ్ చేశారు. శనివారం తహసీల్దార్ ఫరీద్‌కు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వెంకన్న, ఏఐసీటీయూ జిల్లా అధ్యక్షుడు కంచ వెంకన్న, బిచ్చానాయక్ పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

మహబూబాబాద్ అర్బన్: మానుకోట జిల్లా గూడూరు మండల కేంద్రంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నార్త్ ఈస్ట్ తెలంగాణ రీజినల్ కమిటీ సభ్యుడు పెనక వెంకన్న సంతాప ఈనెల 11వ తేదీన జరగనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న పిలుపునిచ్చారు. శనివారం సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి ఐలయ్య, కోశాధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉత్సాహంగా బాలసభ

పెద్దవంగర: మండలంలోని అవుతాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం బాలసభ ఉత్సాహంగా నిర్వహించారు. హెచ్‌ఎం అల్లందాసు భిక్షపతి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు లఘు నాటికలు, పొడుపు కథలు, పాటలు, పద్యాల పోటీలు నిర్వహించారు. హెచ్‌ఎం మాట్లాడుతూ.. బాలసభ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందుతాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ్మోహన్, గడ్డం రవి, నర్సింహారావు, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్ల ఆవిష్కరణ



మహబూబాబాద్ అర్బన్: టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డీఈఓ రామారావు



తొర్రూరు: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సంఘం ప్రతినిధులు

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయంలో ఎస్‌టీయూ ఉపాధ్యాయ సంఘం 2023 సంవత్సరం క్యాలెండర్, డైరీని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఛిజీ సుధాకరచారి, జిల్లా నాయకులు యాకూబ్ రెడ్డి, చంద్రప్రకాష్, సుధాకర్, శకుంతల, ప్రవీణ్, ఏసీజీ శ్రీరాములు, క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ బుచ్చయ్య, కోఆర్డినేటర్ సుధాకర్ పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ క్యాలెండర్..

టీపీటీఎఫ్ క్యాలెండర్, డైరీని డీఈఓ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా నాయకులు ఎస్.గోవర్ధన్, మైస శ్రీనివాస్, బాలాష్టి రమేష్, బొల్లం శ్రీనివాస్, కొమిరె ఉప్పలయ్య, సైదులురెడ్డి, విష్ణువర్ధన్, విద్యాసాగార్, శివకుమార్, రాజు, మల్లయ్య, అంజయ్య, మోహన్, రఫీక్, తదితరులు పాల్గొన్నారు.

ఉషోదయ వాకర్స్ క్యాలెండర్..

జిల్లా కేంద్రంలోని టీపీటీఎఫ్ కార్యాలయంలో ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ 2023 నూతన సంవత్సరం క్యాలెండర్, డైరీని మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ.ఫరీద్, సీనియర్ సర్జన్ వైద్యులు దేవిరెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ వాకర్స్ అధ్యక్షుడు పాలబిందెల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి సాంబయ్య, కోశాధికారి సదానందం, గౌరవ అధ్యక్షుడు రవీందర్ గుప్త, తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణుల సంక్షేమానికి సీఎం కృషి

తొర్రూరు: బ్రాహ్మణుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని పాలకుర్తి దేవస్థాన చైర్మన్ వి.రామచంద్రయ్యశర్మ, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని బ్రాహ్మణ అఫిషియల్స్, ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వింజమూరి సుధాకర్ ఆధ్వర్యంలో సంఘ నూతన క్యాలెండర్లు, డైరీలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగు నవీన్ శర్మ, ప్రతినిధులు ఓలేటి వెంకటాచార్యులు, రాకేష్‌శర్మ, శివశర్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ పనుల పరిశీలన

కేసముద్రం: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో చేపట్టిన ప్రహరీ నిర్మాణ పనులను శనివారం మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణరావు పరిశీలించారు. గోడ నిర్మాణం పనుల్లో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్‌ను ఆయన ఆదేశించారు. రూ.32లక్షలతో గోడ నిర్మాణం, ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ నిర్మాణం చేస్తున్నట్లు చైర్మన్ తెలిపారు. కార్యదర్శి రాజా, మార్కెట్ డైరెక్టర్ జనార్దన్‌రెడ్డి, నీలందుర్గేష్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీ రెగ్యులర్ వైద్యుడిగా రవి

మరిపెడ రూరల్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) రెగ్యులర్ వైద్యుడిగా గుగులోత్ రవి నియామకం అయ్యారు. ఇంతకాలం కాంట్రాక్ట్ ప్రాతిపదికన పీహెచ్‌సీ వైద్యుడిగా రవి కొనసాగుతున్నాడు. రెగ్యులర్ వైద్యుడిగా ప్రకటిస్తూ నియామక పత్రాన్ని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు శనివారం అందజేశారు. పలువురు రవికి శుభాకాంక్షలు తెలిపారు.

హామీలు అమలు చేయాలి

మహబూబాబాద్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బి.అజయ్‌సారథిరెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక వీరభవన్‌లో శనివారం పార్టీ మండల సమితి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన వారందరికి డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాండురంగాచారి, పెరుగుకుమార్, సందీప్, లింగ్యా తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ

కేసముద్రం: మండలంలోని నర్సింహులగుడెం జీపీకి చెందిన పి.యాకుబ్ అనే వ్యక్తి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం కొడిపాక రమేష్, పెరుమాండ్ల ప్రభాకర్ శనివారం నిత్యావసర సరుకులు అందజేశాడు.

క్రైం కార్నర్..

ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు

దంతాలపల్లి: మండలం బొడ్లాడ గ్రామంలో నిర్లక్ష్యంగా ట్రాక్టర్ నడిపి ఓ వ్యక్తిపై నుంచి పోనిచ్చిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు దంతాలపల్లి ఎస్సై కూచిపూడి జగదీష్ శనివారం తెలిపారు. గ్రామానికి చెందిన పులుగుజ్జ వెంకన్న పోలం దున్నడానికి గ్రామానికి చెందిన ఎర్రబోయిన మురళికి చెందిన ట్రాక్టరును పిలువగా.. ట్రాక్టరు డ్రైవర్‌గా వచ్చిన అల్లి సంపత్ ట్రాక్టరును వెనుకకు నడుపుతున్న క్రమంలో పులుగుజ్జ వెంకన్నపై నుంచి వెళ్లింది. దీంతో అతని రెండు కాళ్లు విరిగి పొట్టపై గాయాలు కాగా, చికిత్సకోసం ఆస్పత్రికి పంపించారు. బాధితుడి కొడుకు చంద్రకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు డ్రైవర్ అల్లి సంపత్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గడ్డివాము దగ్ధం

కురవి: సీరోలు మండలంలోని కొపల్లి తండాలో బానోతు వీరన్నకు చెందిన సుమారు 300వందల కట్టల గడ్డివాము శుక్రవారం అర్ధరాత్రి 2గంటల సమయంలో ఆకస్మాత్తుగా మంటలు వ్యాపించి దగ్ధమైంది. ఫైర్ ఇంజన్ వచ్చి మంటలు ఆర్పేసింది.

పుట్టిన రోజుకు ముందే మృతి



శేషయ్య (ఫైల్)

కురవి: పుట్టిన రోజుకు ఒక రోజు ముందే రిటైర్డ్ ఉపాధ్యాయుడు శ్రీరాంశేషయ్య శనివారం మృతి చెందిన విషాదకర సంఘటన కురవి మండల కేంద్రంలో శనివారం జరిగింది. ఆయన మృతికి బీఆర్‌ఎస్ నాయకులు ఎర్రనాగేశ్వర్‌రావు, రమేష్, వీరన్న, తుకారంనాయక్, తదితరులు పరామర్శించారు.